క్లుప్తంగా

రేషన్‌షాపు ఆకస్మిక తనిఖీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

జ్యోతినగర్: ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని ప్రజలకు సత్వరమే అందేలా రేషన్ డీలర్లు వ్యవహరించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లోని రేషన్ దుకాణాన్ని శనివారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పరామర్శ

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పరకాల ప్రశాంత్‌గౌడ్ అమ్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ శనివారం ఇంటికి వచ్చి ప్రశాంత్‌గౌడ్‌తో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే సంతోష్‌నగర్ 17వ డివిజన్ అధ్యక్షుడు కిషన్ నాయక్ అత్తమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, జక్కుల దామోదర్ రావు, నాయకులు ఉన్నారు.

గోవధపై పోలీసులకు ఫిర్యాదు

జూలపల్లి: మండల కేంద్రంలో అక్రమంగా గోవులు వధిస్తున్నారని బీజేపీ ఆధ్వర్యంలో ఎస్సై సనత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ మాట్లాడుతూ గోవధకు సంబంధించి మండల పశువైద్యాధికారి తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇచ్చాడని, గోవులను వధించిన వారిపై, తప్పుడు ధృవీకరణ పత్రాలు జారీ చేసిన వైద్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు బొజ్జ సంపత్, గోరక్ష జిల్లా అధ్యక్షుడు సూర్య, వేల్పుల రమేశ్, పృథ్వీ, తమ్మడవేని మధుకర్ ఉన్నారు.

కటికెనపల్లిలో ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ధర్మారం: మండలంలోని కటికెనపల్లిలో శనివారం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు అందిస్తామని ఆసుపత్రి యజమాని కిరణ్ అన్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రేండ్ల కోటయ్య, నాయకులు సిరివేణి తిరుమల రాజేశం, మాజీ ఉపసర్పంచు రామడుగు గంగారెడ్డి, కోట కరుణాకర్, దాసరి శ్రీకాంత్, బోనగిరి మహేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

రామగుండం: పట్టణ పరిధిలోని నాలుగు డివిజన్ల పరిధిలో చేపట్టే మౌలిక అభివృద్ధి పనుల నిమిత్తం రూ.20కోట్లు వెచ్చిస్తున్నట్లు ఇటీవల రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ తెలిపారు. ఇందులో భాగంగా జీరోపాయింట్ కాలనీ నుంచి ఎమ్మెల్యే నివాసం మీదుగా శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం వరకు ప్రధాన డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. తొలుత డ్రైనేజీ నిర్మాణానికి కందకం తవ్వకం పనులు చేపడుతున్నారు.

సీఐగా పదోన్నతిపై సంబరాలు



స్వీట్లు పంచి పెడుతున్న మార్నింగ్ వాకర్స్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటకు చెందిన కొలిపాక శ్రీనివాస్‌రెడ్డి సివిల్ పోలీస్ విభాగంలో నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఎస్సైగా విధులు నిర్వహించి ఇటీవల సీఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సీఐ స్వగ్రామం పెద్దంపేటలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. వాకర్స్ కొలిపాక మధుకర్‌రెడ్డి, కొలిపాక మనోహర్‌రెడ్డి, గంగారపు తిరుపతిగౌడ్, పుట్ట శ్రీనివాస్‌యాదవ్, తమ్మనవేణి సతీశ్, వేముల పెద్ద శ్రీనివాస్, గుర్రం యాదగిరిగౌడ్, బర్పటి నారాయణ, దారవేణి వెంకటేశ్, ఆడెపు మహిపాల్, కోల నారాయణ, కోడిపుంజుల అంజయ్య, గోలి లక్ష్మణ్, నరేశ్ ఉన్నారు.



కమాన్‌పూర్ ఈద్గాలో ప్రార్థనలు



రామగుండం ఈద్గాలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు సన్మానం



జూలపల్లిలో..



మంథని: శుభాకాంక్షలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



ఎలిగేడులో..



కాల్వశ్రీరాంపూర్‌లో ఈద్గా వద్ద..



సుల్తానాబాద్‌లో..

బక్రీద్ ప్రార్థనలు

రామగుండం: పట్టణంలోని ఈద్గాలో బక్రీద్‌ను పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను సత్కరించారు.

కమాన్‌పూర్: మండలంలోని ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు వడ్కాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనల తదుపరి అలయ్ బలయ్‌తో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోట, ధూళికట్ట, ఎలిగేడు, నర్సాపూర్, శివపల్లి, సుల్తాన్‌పూర్ తోపాటు పలు గ్రామాల్లో బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

సుల్తానాబాద్: అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మంథని: మంథని డివిజన్‌లో, మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లిలో ప్రార్థనలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్: పేదలకు దానధర్మాలు చేశారు. బంధుమిత్రులకు విందు భోజనాలు, నూతన వస్త్రాలు బహూకరించారు.

వ్యాపారసంస్థలు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి

కోల్‌సిటీ: వ్యాపార సంస్థలు డీఅండ్‌ఓ ట్రేడ్‌లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని రామగుండం నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం మార్కండేయకాలనీ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు డివిజన్లలో వార్డు అధికారుల నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించి, వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ఆదాయం పెరిగేందుకు వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్న భవనాలన్నింటినీ రెసిడెన్షియల్ కేటగిరీ నుంచి కమర్షియల్ కేటగిరీకి మార్చడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అలాగే లైసెన్స్ ఉన్న షాపుల కొలతలను పరీక్షించి సరిగా నమోదు అయ్యాయా లేదా అని నిర్ధారించుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్ ఆన్‌లైన్‌లో పొందే విధానంపై వ్యాపారులకు డిప్యూటీ కమిషనర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు, ట్రేడ్ లైసెన్స్ ఇన్‌చార్జి సంపత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, శంకర్‌స్వామి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ రోస్టర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు

గోదావరిఖని: ఎస్టీ రోస్టర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ చీఫ్‌లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్ కోరారు. ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీల రోస్టర్ రికార్డులను తనిఖీ చేశారు. రోస్టర్ ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. బ్యాక్‌లాగ్ పోస్టులను పూర్తి నిబద్ధతతో భర్తీ చేయాలన్నారు. ఏరియాలో ఖాళీగా ఉన్న పోస్టులను గనులవారీగా తీసుకుని పరీక్షలు నిర్వహించి భర్తీ చేయాలన్నారు. కోటా ప్రకారం గనిలో లేకపోతే ఇతర గనుల నుంచి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజేశ్వర్‌రావు, అంతోటి నాగేశ్వర్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

అధిక పింఛన్‌కు అవకాశం కల్పించండి



రాంచందర్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగులు అధిక పింఛన్ పొందేందుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎన్టీపీసీ ఉద్యోగ విరమణ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు మంగళంపల్లి రాంనారాయణ కోరారు. ఈమేరకు ఎన్టీపీసీ జ్యోతిభవన్‌లో ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను శనివారం ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. చాలామంది రిటైర్డ్ ఉద్యోగులకు కరీంనగర్ ఈపీఎఫ్‌వో నుంచి డిమాండ్ లెటర్ రాలేదన్నారు. వెబ్‌సైట్‌లోనూ దరఖాస్తుకు అవకాశం లేదని తెలిపారు. జాయింట్ ఆప్షన్ ఫారాన్ని ఎన్టీపీసీ యాజమాన్యం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయలేదని, దీంతో అధిక పింఛన్ పొందే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈపీఎఫ్‌వో అధికారులతో ఈ విషయంపై చర్చించి రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. లాలయ్య, దుర్గం నర్సయ్య పాల్గొన్నారు.

బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

గోదావరిఖని: హక్కుల సాధన కోసం బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ ఎంఎస్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు నంది రామయ్య కోరారు. టీయూసీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఈసంపెల్లి రాజేందర్, దేవయ్య, చిలకరాజులు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాపోరాటాలు మరింత బలంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, మార్త రాములు, తూళ్ల శంకర్ పాల్గొన్నారు.

డిస్పెన్సరీ సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని: డిస్పెన్సరీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు శనివారం సెక్టార్–3 డీవైసీఎంఓకు వినతిపత్రం అందజేశారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాశ్, జీగురు రవీందర్, బుర్ర తిరుపతి, కోండ్ర సత్యనారాయణ, కుంట తిరుపతి, శంకర్, మహేందర్ పాల్గొన్నారు.

డివిజన్ల డిలిమిటేషన్లపై పునః పరిశీలించాలి

రామగుండం: ఇటీవల డివిజన్ల విస్తరణలో భాగంగా రామగుండం నగర పరిధిలో ఒకటో డివిజన్ డిలిమిటేషన్ విషయంలో పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని పాములపేట, హౌజింగ్ బోర్డుకాలనీకి చెందిన పలువురు కోరారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా డిలిమిటేషన్‌లో భాగంగా ఒకటో డివిజన్‌ను విలేజి రామగుండం, లింగాపూర్, పాములపేట, హౌజింగ్‌బోర్డు కాలనీ, ఒడ్డెర కాలనీ, ఏ–కాలనీలు రెండుగా విభజించారన్నారు. అలా కాకుండా పాత ఇంటి నంబర్ల ప్రకారం 2-2-1 నుంచి 2-2-132 వరకు, 3-3-1 నుంచి 2-3-450, 2-1-1 నుంచి 2-1-113/250, 1-5-1 నుంచి 1-5-150 వరకు ఒక డివిజన్‌గా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు.

ఊరూరా బడిబాట



ముత్తారం: పోతారంలో బడిబాట

ముత్తారం: మండలంలోని పోతారంలో మన ఊరు మన బడిబాట కార్యక్రమాన్ని శనివారం ఉపాధ్యాయులు నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ పోతారం ప్రధానోపాధ్యాయులు డి.లక్ష్మీరాజం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సత్తయ్య, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, జె.శ్రీనివాస్, చంద్రమౌళి, ఆర్.శ్రీనివాస్, నాగేందర్, కె.శ్రీనివాస్, వీణ, రాధ, అంగన్వాడీ టీచర్ శోభ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మల్యాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పెద్దపల్లి మండలం గురాంపల్లి, మారేడుగొండ, వెంకటాపురం గ్రామాల్లో నిర్వహించిన బడిబాటలో విద్యార్థుల నుంచి స్పందన వచ్చింది.

ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య, టీచర్లు రమేశ్, అనంతశ్రీరాములు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: మండలంలోని చందపల్లిలో శనివారం ఉపాధ్యాయులతో కలిసి పెద్దపల్లి ఎంఈవో సురేందర్ కుమార్ బడిబాటలో పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవో సరస్వతి బడిబాట నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

• వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని కనగర్తి, మడక, పొత్కపల్లి గ్రామాల్లో ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా జమ్మికుంట, సుల్తానాబాద్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి, ధృవీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

• ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు కీ.శే.అందె కనుకయ్య కూతురు ఉమారాణి వివాహం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నేనున్నా స్వచ్ఛంద సంస్థ నుంచి రూ.5వేలు సంస్థ సభ్యులు అందజేశారు.

• ఉరివేసుకుని యువకుడు మృతి

గోదావరిఖని: గోదావరిఖనిలోని అడ్డగుంటపల్లికి చెందిన దుర్యేటి కుమార్(34) శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం వడ్రంగి పనిచేసుకుంటూ జీవించే కుమార్ తల్లిదండ్రులు చాలారోజుల క్రితమే మరణించారు. ఒంటరితనంతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో ఇంట్లో పైకప్పుకు ఉరివేసుకుని శనివారం మృతి చెందాడు. దుర్వాసనతో పాటు ఈగలు రావడం గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి చెల్లె ఉట్నూరు లావణ్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్సై రమేశ్ కేసు నమోదు చేసుకున్నారు.

బోనాల ఉత్సవాలకు సహకరించిన వారికి సన్మానం



సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కమాన్‌పూర్: కమాన్‌పూర్ గ్రామపంచాయతీలోని పిల్లిపల్లెలో ముదిరాజ్ కులసంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ, బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సహకారం అందించిన వారిని శనివారం ఆలయం వద్ద సన్మానించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్, అధ్యక్షుడు పిడుగు భీమలింగు, ప్రధాన కార్యదర్శి పిట్టల తిరుపతి, ఉపాధ్యక్షులు మబ్బు శంకర్, పిడుగు స్వామి, పిల్లి రాజు, చెప్యాల సమ్మయ్య, చొప్పరి సది, సంతోష్, ఉదరి కనుకయ్య, ఈర్ల రాయలింగు, పిల్లి మల్లయ్య, సదానందం, పిట్టల శంకర్, రాచకొండ శ్యాం పాల్గొన్నారు.



రామగుండం: పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ వాల్వ్ పగిలిపోయి భారీగా తాగునీరు వృథా అవుతోంది. ఫలితంగా సమీపంలోనే నూతనంగా డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో అందుకోసం తవ్విన కందకంలో స్వచ్ఛమైన నీరు వృథా అయి నిండిపోతోంది. దీనిపై సంబంధితశాఖ అధికారులు స్పందించి తక్షణమే వాల్వ్‌ను పునరుద్ధరించి తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేధించాలి



బట్ట సంచులు పంపిణీ చేస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిలిపివేయాలని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. ఏరియాలోని మహిళా కాంట్రాక్టు కార్మికులకు శనివారం జనపనార సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. ప్రతీఒక్కరు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు తమ వెంట జ్యూట్ బ్యాగ్‌లు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్‌కుమార్, నాయకులు రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, అధికారులు దాసరి వెంకటేశ్వర్‌రావు, కర్ణ, ధనలక్ష్మిబాయి, లక్ష్మీరాజం, భీమా, సీనియర్ పీవో హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి పాఠశాలలో ప్రవేశాలు పారదర్శకంగా చేపట్టండి

సాక్షి స్పందన



హెచ్‌ఎంతో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి పాఠశాలలో ప్రవేశాల సందడి అనే శీర్షికన శనివారం సాక్షి దినపత్రికలో ప్రచురించిన కథనానికి ఆర్జీ–2 ఏరియా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు స్పందించారు. వెంటనే పాఠశాలకు వెళ్లి నిర్వహిస్తున్న అడ్మిషన్ టెస్టుల వివరాలు తెలుసుకున్నారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్ కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. పాఠశాల కరస్పాండెంట్ డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి అనిల్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం సుందర్ రావును శనివారం కలిసి మాట్లాడారు. ఎలాంటి అవకతవకలు జరిగినా పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యానిదేనన్నారు. ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్.ప్రకాశ్, కార్యదర్శి రాజారత్నం, అన్నారావు, శాంసన్, సాంబశివరావు, రవికుమార్, మహేందర్, సంపత్ పాల్గొన్నారు.

సింగరేణి ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లాగౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ డాక్టర్ అంబికకు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి తీస్తూ కంపెనీకి రూ.వేల కోట్ల లాభాలు తీసుకువస్తే, యాజమాన్యం సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌లో సింగరేణి రిఫరల్ ఆసుపత్రుల్లో మందులు అందించే సౌకర్యం కల్పించాలన్నారు. అధికారుల ఆలసత్వంతోనే మందుల కొరత ఏర్పడుతోందన్నారు. నాయకులు ఆరెల్లి పోషం, మాదన మహేశ్, రంగు శ్రీను, చక్రపాణి, చంద తిరుపతి, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేశ్, దాసరి శ్రీనివాస్, దాసరి అనిల్, వేముల అశోక్, అనితారాణి, సంతోష్, ఉప్పులేటి తిరుపతి, గోడిశెల నరేశ్, బుడిమె సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, ఊరడి అంజయ్య పాల్గొన్నారు.

సింగరేణి ఆసుపత్రిలో మందుల కొరత

రామగిరి: సింగరేణి ఆసుపత్రుల్లో మందుల కొరత వేధిస్తోందని, ఫలితంగా కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రాంచంద్రారెడ్డి అన్నారు. ఆర్జీ–3 ఏరియా ఏసీఎం డా.కళ్యాణ్ చక్రవర్తికి శనివారం వినతిపత్రం అందజేశారు. పిట్ సెక్రటరీలు గంగాధర్, వెంకటస్వామి, గండం శ్రీనివాస్, రమేశ్, సంపత్, శ్రీనివాస్, బ్రాంచ్ సభ్యులు కిరణ్, రాజేందర్, కొమురయ్య, సేఫ్టీ కమిటీ సభ్యులు భూపాల్ రెడ్డి, నరేశ్, పర్శరాములు, లక్ష్మణ్, డిలిగేట్స్ చిట్టిబాబు, రవి, రూప్‌సింగ్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక



ధర్మారం: విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మారం: మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి నెరువట్ల చేతస్ జాతీయ ఉపకార వేతనానికి అర్హత సాధించాడు. ఈ విద్యార్థికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏటా కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనం అందిస్తుంది. ఏటా రూ.12వేల చొప్పున నాలుగేళ్ల వరకు ఉపకార వేతనం అందనుంది. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు సుజనారెడ్డి, మురళి, శ్రీనివాసచారి, మధుకర్, శేషగిరిరావు, శ్యామల, మల్లయ్య అభినందించారు.

ఓదెల హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు

ఓదెల: ఓదెల హైస్కూల్లో చదువుతున్న బీరం అరవింద్, వంగల శ్రీనిత్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పద్మ శుక్రవారం తెలిపారు. విద్యార్థులను ఎంఈవో ఎర్ర రమేశ్ అభినందించారు.